రెండు ప్రైవేటు బస్సులు ఢీ




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

పంచాయితీ కార్మికులపై మాట్లాడే హక్కు లేదు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 21 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- ఆదివారం 19 జనవరి 2025

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి



- వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత
- లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జనవరి 18(పీసీ డబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఏడు నెలలుగా జీహెచ్‌ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా

వివరాలు 2లో



## సింగపూర్‌లో బిజీగా సీఎం రేవంత్

- మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ
- తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ

**హైదరాబాద్,జనవరి 18(పీసీడబ్ల్యూ న్యూస్):** సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణకు పెట్టుబడులకు ఉన్న అపారమైన

వివరాలు 2లో



భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ

## రాజ్యాంగ విరుద్ధమే...

- పాట్నా సంవిధాన్ సురక్ష సమ్మేళన్‌లో రాహుల్

**పాట్నా,18(పీసీడబ్ల్యూ న్యూస్):**దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన‘ సంవిధాన్ సురక్ష సమ్మేళన్ ‘ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో



## సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

- మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశం
- దివంగత నేత ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యుల నివాళి

**హైదరాబాద్,జనవరి 18(పీసీ డబ్ల్యూ న్యూస్):** ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్(లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులర్పించారు.

వివరాలు 2లో

## కూలీలెవరో గ్రామాల్లో నిర్ణయించాలి

- డేటా పేరుతో కోతలు విధించడం సరికాదు
- కోటిమంది వ్యవసాయ కూలీలకు న్యాయం చేయాలి
- బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, 18(పీసీ డబ్ల్యూ న్యూస్):**వ్యవసాయ కూలీలకు భరోసా ఇచ్చే విషయంలో ప్రభుత్వం కోతలు విధించడం దుర్మార్గమని బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కోటి మంది వ్యవసాయం కూలీలు ఉంటే, ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారని.. ఇదేం న్యాయమని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలను నిర్ణయించాల్సింది

వివరాలు 2లో

## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

- సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగాహైదరాబాద్
- అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,18(పీసీ డబ్ల్యూ న్యూస్):** ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ÷లుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన

వివరాలు 2లో

## రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

- కార్డులు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు
- మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి




## మరోమైలు రాయిని దాటిన ఇస్రో



- వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునఃప్రారంభించినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ,జనవరి 18(పీసీ డబ్ల్యూ న్యూస్):** ఇస్రో మరో మైలురాయిని సాధించింది. మహేంద్రగిరి లోని ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లోని పరీక్షా కేంద్రంలో వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను విజయవంతంగా పునః ప్రారంభించినట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శనివారం తెలిపింది. ఇస్రో ప్రయోగ వాహకనౌకలకు లిక్విడ్ స్టేజ్‌లకు శక్తినిచ్చేదే ఈ వికాస్ ఇంజిన్ అని చెప్పింది. ఈ నెల 17న వికాస్ లిక్విడ్ ఇంజిన్‌ను మళ్లీ మండించినట్లు పేర్కొంది. తొలుత ఇంజిన్‌ను 60 సెకన్ల పాటు.. ఆ తర్వాత 120 సెకన్ల పాటు ఆపివేసి.. మళ్లీ ఏడు సెకన్ల పాటు మండించారు. పరీక్ష సమక్ష ంలో అన్ని పారామితులు సాధారణంగా ఉన్నట్లు తెలిపింది.మరింత మెరుగు పరిచేందుకు అదనపు పరీక్షలు నిర్వహిం చేందు కు ప్రణాళిక లు జరుగుతున్నా యని తెలిపింది. ఇటీవల ఇస్రో నింగిలో రెండు ఉపగ్ర హాలను విజయవంతంగా అనుసంధానించి.. అంతరిక్ష చరిత్రలో భారత్ పేరును లిఖించింది. ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా స్పేస్ డాకింగ్ ఎక్స్‌పర్ మెంట్ (స్పేడెక్స్) చేపట్టింది. స్పేడెక్స్ ప్రయోగం విజయవంతమవడం ద్వారా భారత్ చరిత్ర సృష్టి ంచింది. ఉపగ్రహాల డాకింగ్ సామర్థ్యం కలిగిన నాలుగో దేశంగా మన దేశం అవతరించింది. నింగిలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసిన భారత్.. అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన సగర్వంగా చేరింది.

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ
- ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోదీ

## 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు



**న్యూఢిల్లీ,జనవరి 18(పీసీ డబ్ల్యూ న్యూస్):**ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫ రెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతు ందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.’శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్టా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి’ అని ప్రధాని తెలిపారు. ’ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన

వివరాలు 2లో

## పిసిడబ్ల్యూ న్యూస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆర్డీవో నారాయణ



**పరకాల, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** పిసిడబ్ల్యూ న్యూస్ ఫౌండర్, చైర్మన్ నయీమ్ పాష ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న నూతన సంవత్సర-2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం పరకాల రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డిఓ నారాయణ పిసిడబ్ల్యూ న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు పాత్ర పోషించి ముందుకు తీసుకెళుతున్న సీఈఓ నయీమ్ పాషాను అభినందించారు. పి సి డబ్ల్యూ న్యూస్ గొప్ప స్థాయిలో నిలబడాలని ఈ సందర్భంగా ఆర్డీవో నారాయణ ఆకాంక్షించారు.

PCW తెలుగు దినపత్రిక

ఆదివారం 19 జనవరి 2025

# సింగపూర్‌లో బిజీగా సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ పు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

# సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గా÷–డ్గ÷న్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహ ణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమత్తు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా, శనివారం ఉదయం నుంచీ ఎన్టీఆర్ ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబ సభ్యులు, బంధువులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎ త్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళి అర్పించారు. హిందూ పురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ, జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, లక్ష్మీపార్వతి, ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్రముఖులు వచ్చి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.

# రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

- కార్డులు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు
- మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి




**హైదరాబాద్,జనవరి 18(పీసీ డబ్ల్యూ న్యూస్):** రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ తెలిపారు. రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు అందేవరకు ఈ పక్రియ కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లు నమోదు చేసినట్లు చెప్పారు. అర్హులని భావించినవారు.. ఎవరికైనా కార్డులు రాకపోతే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.

# తెలంగాణలో ఎస్‌టీటీ డేటా సెంటర్ భారీ పెట్టుబడి

### - రూ.3,500 కోట్ల పెట్టుబడికి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం

**హైదరాబాద్,జనవరి 18(పీసీ డబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఎస్‌టీటీ డేటా సెంటర్ ముందుకొచ్చింది. ఈ సంస్థ రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్ నిర్వహిస్తోన్న ఎస్‌టీటీ.. ముచ్చర్ల మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఎస్‌టీటీ డేటా సెంటర్ సంస్థ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతోందని హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

(మొదటి పేజీ తరువాయి)

ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషనే ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్?పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్?లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

# భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమే

(మొదటి పేజీ తరువాయి)

‘ బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని, దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది. ‘ అని రాహుల్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, రాహుల్ అన్నారు. కాగా, ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాతంత్యం÷–ర విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్య్రాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటుచేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ తీవ్రంగా స్పందించారు. మోహన్‌భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమర్శించారు.

# ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధి విధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవ్వన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్ లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు పాల్గొన్నారు.

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్య్ర నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది’ అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక ’వ్యర్థ మూలధనం’ అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. ’భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు’ అని ఆయన వివరించారు. ’పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు’ అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. ’చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ’ అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ’లలన్’, సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# పంచాయితీ కార్మికులపై మాట్లాడే హక్కు లేదు

- గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్,జనవరి 18(పీసీ డబ్ల్యూ న్యూస్):** పంచాయతీ కార్మికుల వేతనాలపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేత, శాసనసభ్యుడు హరీష్ రావుకి లేదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. 2023 మార్చి 13న కలెక్టరేట్ల ముందు వంటా వార్పు చేపట్టి నిరసన తెలిపిన వార్త కథనాలను మరిచారా? అని ప్రశ్నిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. ఆయన ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడే నెలల తరబడి జీతాలు రాక పంచాయతీ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు జీతాలు ఇవ్వకుండా అవస్థలకు గురి చేసి ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం వల్ల ప్రయోజనం శూన్యమని అన్నారు. పంచాయతీ కార్మికులు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల వంటి వేల మంది చిరు ఉద్యోగులను కనీసం మీ ప్రభుత్వం గుర్తించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ తప్పులను మేము సరిదిద్దుతున్నాం, మీ హయాంలో అన్యాయానికి గురైన వర్గాలను ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేస్తున్నామని గట్టిగా బదులిచ్చారు. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగులకు సైతం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించే విధానాన్ని రూపొందించి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ఇకపై 92 వేల మంది పంచాయతీ స్థాయి సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులకు తరహాలోనే జీతాలు చెల్లిస్తోందని తెలిపారు. అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని ఆమె హితవు పలికారు.



# కూలీలెవరో గ్రామాల్లో నిర్ణయించాలి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల్లో అని తెలిపారు. ఎవరు కూలీకి పోతున్నారో.. ఎవరు పోవట్లేదో గ్రామాల్లో అడగాలని.. అంతేగానీ కంప్యూటర్ డేటా ఆధారంగా కోతలు విధించడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలు అందరికీ ఏడాదికి 12వేలు ఇస్తాం అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడేమో అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కూలీలు గ్రామాల్లో ఉంటే.. గ్రామాల్లో దరఖాస్తులే తీసుకోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీలో 52లక్షల మంది కార్డులు, 1.4కోట్ల మంది కూలీలు ఉన్నారని తెలిపారు. 20 రోజులు పని చేసే వారికే అని నిబంధనలు పెట్టి, అర్హులను 25 లక్షలకు కుదించారని ఆరోపించారు. ధరణిలో పెట్టి ఆ 25లక్షల్లో గుంట భూమి ఉన్నా ఇచ్చేది లేదని అర్హుల సంఖ్యను ఆరు లక్షలకు కుదించారని తెలిపారు. 94 శాతం మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎగ్గొట్టి, ఆరు శాతం మందికి ఇస్తామంటే.. అది ఎగ్గొట్టడమే కదా అని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు భరోసా ఇవ్వడానికి ఈజీఎస్ నిబంధన ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోనే ఎక్కువ మంది కూలీలు ఉంటారని తెలిపారు. దళిత, గిరిజన, బీసీల నోళ్లు కొట్టడానికి చేతులు ఎట్లా వచ్చాయని మండిపడ్డారు.అప్పు కట్టాలని వేధిస్తే ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన రైతు బ్యాంకులోనే పురుగుల మందు తాగి చనిపోయిండని హరీశ్‌రావు తెలిపారు. రుణమాఫీ అయిపోతే ఈ రైతు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడని ప్రశ్నించారు. ఈ రైతును చంపింది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీనే అని ఆరోపించారు. రుణమాఫీ అయిపోయిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. రుణమాఫీ విషయంలో రేవంత్ మోసం వల్లే రైతు చనిపోయాడని అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ ఇలా అన్ని విషయాల్లో రైతులను రేవంత్ రెడ్డి తీవ్రంగా మోసం చేశాడని విమర్శించారు. ఇప్పుడు రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదల ఉసురు పోసుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న రైతుకు 10లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆ రైతు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటామని స్పష్టం చేశారు.సెంటు భూమి ఉన్నా కూడా కూలీలకు రైతు భరోసా ఇవ్వమని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుందని హరీశ్‌రావు అన్నారు. మీరిచ్చే భరోసా ద్వారా వారికి రూ.750 వస్తుంది.. దాని కోసం ఏటా ఇవ్వాల్సిన రూ.12వేలు ఎగ్గొడతామంటే ఎట్లా అని ప్రశ్నించారు. ఎకరం లోపు వ్యవసాయ భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలు కూడా వ్యవసాయ కూలీలే కదా.. వారికి భరోసా ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కోటి మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పట్టణ కూలీలకు కూడా భరోసా అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షలు ముందే ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# రెండు ప్రైవేటు బస్సులు ఢీ

- ఇద్దరు దుర్మరణం




**సూర్యాపేట,జనవరి 18(పీసీ డబ్ల్యూ న్యూస్):** శనివారం తెల్లవారుజామున హైదరాబాద్–విజవాడ జాతీయ రహదారిపై సూర్యాపేటలోని ఎస్వీ కాలేజీ సమీపంలో రెండు ప్రైవేటు బస్సులు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదంలో ఐదుగురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సూర్యాపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రెండు బస్సులు గుంటూరు నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా ప్రమాదం జరిగిందని వెల్లడించారు. వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన బస్సు అదుపుతప్పి ముందున్న మరో బస్సును ఢీకొట్టింది. దీంతో అందులో ఉన్న క్లీనర్ ఎగిరి బయటపడ్డాడని, అతనిపై నుంచి బస్సు వెళ్లడంతో ఘటనా స్థలంలోనే మృతిచెందాడని తెలిపారు. మరో వ్యక్తి గుండెపోటుతో మరణించాడని చెప్పారు. కాగా, అతివేగం, దట్టంగా అలముకున్న పొగమంచుతో ముందు వాహనాలు కనిపించకపోవడంతోనే ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గుడుంబా విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్





**పరకాల, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** గుడుంబా నిర్మూలన కై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పరకాల ఎక్సయిస్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు మండలం నీరుకుల్ల, పెంచికల్ పేట, కటాక్షపూర్, శాయంపేట మండలం నేరేడుపల్లి లలో దాడులు నిర్వహించి గుడుంబా అమ్ముతున్న నీరుకుల్ల కు చెందిన ఓదెల పద్మ,వంగేటి రాజలింగం నేరేడుపల్లి కి చెందిన కడెం రాజయ్య లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి (16) లీటర్ల గుడుంబా,180 ml పరిమాణం (15) మద్యం బాటిళ్ళు, (12) బీర్ల ను కూడా స్వాదీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఎక్సయిస్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకు డీసీ అంజనరావు, ES అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో గుడుంబా నిర్మూలన కై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతున్నదని, ఎవరైనా గుడుంబా తయారు చేసినా అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ ఎస్ఐ జ్యోతి తెలిపారు. ఈ దాడులలో సిబ్బంది రవీందర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నేత గోలి చంద్రారెడ్డి దుర్మరణం..

- ప్రమాదస్థలిని సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి





**తిమ్మాపూర్, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోలి చంద్రారెడ్డి (55) దుర్మరణం చెందారు. బైక్ పై వెళుతున్నప్పుడు కారు ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, హుటాహుటిన ప్రమాదస్థలికి చేరుకున్నారు. శోకసముద్రంలో మునిగిపోయిన చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. అంతేకాకుండా చంద్రారెడ్డి ఆకస్మిక మృతిపట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే సత్వరమే శవపంచనామా జరిపించి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. ప్రమాదస్థలిని సందర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, మోరపల్లి రమణారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వీరచంద్రారెడ్డి, తిరుపతి, నోముల అనిల్ తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

- ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా అమలు చేస్తాం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ భూమి పూజ



**వేములవాడ, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ హాజరై భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈ నెల 26 వ తేదీ నుండి ప్రారంభంకానున్నదని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. గతంలో ప్రజాపాలన సమయంలో పెట్టుకున్న దరఖాస్తులను ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకు పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక జరుగుతుందని విప్ స్పష్టం చేశారు.జనవరి 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా కింద రూ.12 వేలు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఇస్తామని ప్రకటించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా భూమిలేని నిరుపేద కూలీలకు రూ.12 వేలు ఇస్తామని వెల్లడించారు.నియోజకవర్గంలో 3500 ఇండ్లు వస్తూ ప్రత్యేక కోట కింద ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తు చేశారు.పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేయడం జరుగుతుందని విప్ స్పష్టం చేశారు.ప్రజా పాలన సమయంలో దరఖాస్తు చేయలేని వారు ప్రత్యేకంగా ఆయా ఆఫీసుల్లో దరఖాస్తు చేసి పోర్టల్లో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల కాన్సెప్టే పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడ మేనని పేర్కొన్నారు.అధికారులు ఎవ్వరూ కూడా నిర్లక్ష్యం చేయకూడదనీ, సర్వే, గ్రామ, వార్డు సభల్లో అధికారులు ఓపిగ్గా ఉంటూ ప్రజలందరికీ సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో కుల గణనను చేపట్టడం జరిగిందని విప్ చెప్పారు. రాబోవు రోజుల్లో పేద ప్రజలకు మేలైన కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు పోతామని ప్రకటించారు.తాను కూడా 21 నుంచి నిర్వహించే సభల్లో పాల్గొంటాననీ తెలిపారు. మోడల్ హౌసును వీలైనంత త్వరగా నిర్మాణం చేపట్టి మన ప్రాంత ప్రజలకు నమూనాగా చూపెట్టాలనీ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, మునిసిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, పి.డి.గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఎమ్మార్వో మహేశ్, ఎంపీడీవో ఎన్ మల్లోత్రా, హౌసింగ్ డిఈలు భాస్కర్, ముజఫర్, ఎంపీడీవోలు శ్రీనివాస్,ఎన్ మల్లోత్ర, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెరుగు సునీత



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జనవరి 18,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మెరుగు సునీత నియమితులయ్యారు. దమ్మాయిగూడకు చెందిన సునీత గతంలో రెండు సార్లు జిల్లా కార్యదర్శి గా పని చేసారు. ఈ మేరకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి చేతులమీదుగా శనివారం నియామక ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా మెరుగు సునీత మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కబ్జా కోరల్లో గార్ల పెద్ద చెరువు శిఖం భూములు

- ఆక్రమణకు గురౌతున్న పట్టించుకోని అధికారులు
- బగ్గుమన్న గార్ల రైతులు, రైతు సంఘాలు



**గార్ల, జనవ18(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో సీతంపేట సమీపంలో ఉన్న గార్ల పెద్ద చెరువు శిఖం భూముల కబ్జా దారుల నుండి కాపాడాలని వివిధ రైతు సంఘాల నాయకులు జడ సత్యనారాయణ,గంగావత్ లక్ష్మణ్ నాయక్, కట్టె బోయిన శ్రీనివాస్,అలవాల సత్యవతి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్దానిక సిపిఎం కార్యాలయంలో కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన రాజకీయ పార్టీ లకు అతీతంగా ఆయకట్టు రైతులు శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.ఈ చెరువు మొత్తం దాదాపుగా 500 ఎకరాలకు పైగా చెరువు శిఖం భూములు ఉండగా, సుమారుగా 150 ఎకరాలకు పైగా చెరువు భూములను కబ్జాదారులు ఆక్రమించుకున్నారని ఆవేదన వెలిబుచ్చారు.జిల్లా కలెక్టర్ లు,ఆర్ డి వో లకు వినతి పత్రాలు అందివ్వడం, అనేక పోరాటాల ఫలితంగా గతంలో సర్వే చేసి ట్రెంచ్ ఏర్పాటు చేసిన అధికారులు అ తరువాత నిర్లక్ష్యంగా వదిలి వదిలేయడంతో కబ్జాదారులు మళ్ళీ రెచ్చిపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. పెద్ద చెరువులో ఆక్రమంగా బావులు తవ్వించి, విద్యుత్ కనెక్షన్ లు చేసుకోని, ఆయకట్టు రైతుల పొలాల కు సాగునీటి కొరత ఏర్పడుతుందని అందోళన వ్యక్తమ చేశారు.వేసవి లో పశువులకు త్రాగడానికి నీళ్ళు లేక మూగ జీవాలు అల్లాడి పోతున్నాయని వాపోయారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చెరువు కు హద్దులు ఏర్పాటు చేసి శిఖం భూములను కాపాడాలని లేని యెడల దశలవారీగా అందోళన లు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కె.ఈశ్వర్ లింగం, గడ్డిపాటి రాజారావు,వై.కృష్ణ రెడ్డి,జి.సక్రు,మాజీ ఎంపిటిసి రమేష్, జి.మురళీ తారక్,వి.వెంకటేశ్వర్లు, కె.సత్యం,జె.వెంకన్న, ఎ.వెంకన్న, బి. మురళీ,అయకట్ట రైతులు టి. శ్రీనివాస్,పిచ్చయ్య,సాయిబాబా, వెంకటరెడ్డి, మినయ్య,రమణ,జి.రాజన్న,కె.మహేశ్వరావు తదితరులు ఉన్నారు.

# నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ సేఫ్టీ రూల్స్‌పై అవగాహన సదస్సు




**జగిత్యాల, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**జగిత్యాల్ పట్టణ కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ వేణుగోపాల్ మరియు ఎస్ఐ మల్లేశం , జిల్లా నెహ్రూ యువ కేంద్రం అకౌంటెంట్ రవీందర్, డిస్టిక్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ భూమేష్ , పాల్గొని, కార్యక్రమానికి వివిధ గ్రామాలలో నుండి విచ్చేసిన యువతకి సిఐ మరియు ఎస్ఐ ట్రాఫిక్ రూల్స్ పై మరియు రోడ్డు సేఫ్టీ రూల్స్ పై అవగాహన కల్పించారు, హెల్మెట్ లేని ప్రయాణం చేయరాదు అని, మద్యం సేవించి వాహనం నడపరాదు అని, మైనర్లు వాహనములు నడపరాదు అని , వాహనం నడిపే ప్రతి ఒక్క వ్యక్తికి లైసెన్స్ ఉండాలని మైనర్స్ వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మరియు ఇతర అంశాలపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా పోస్టర్ రిలీజ్ చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది యువత పాల్గొని ర్యాలీ నిర్వహించి, ట్రాఫిక్ ట్రాఫిక్ నియమ నిబంధనలు గురించి తెలుసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం వాలంటరీ మారంగణేష్,మరియు ట్రాఫిక్ కానిస్టేబుల్స్ వాలంటీర్స్ పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్‌ను కలిసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మనోహర్



**హనుమకొండ, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులో శనివారం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ ను, వారి స్వగృహంలో షెడ్యూల్ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్, నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. చైర్మన్ ప్రీతమ్ ను శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కాంగ్రెస్ నాయకులు రాజారపు యాదగిరి దళిత నాయకులు బట్టు సమోధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవి శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పసునూరి మనోహర్



**హనుమకొండ, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈవి శ్రీనివాస్ జన్మదిన పురస్కరించుకొని, శనివారం హనుమకొండ లో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఈవి శ్రీనివాస్ కు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో వసంతాల మధ్య జరగాలని, ఉన్నత స్థాయిగా ఎదగాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పసునూరి మనోహర్



**హనుమకొండ, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట కడిపికొండ ఆర్ఓబి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై రోడ్డు గుంతల మయమైనాయని, ఇట్టి విషయం తెలుసుకుని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రెండు రోజుల క్రితం అధికారులతో కలిసి పర్యటించారు. అప్పుడే తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని గుంతలను పూడ్చివేసి ప్రజలకు, ప్రయాణికులకు సౌకర్యవంతంగా చేసి ప్రమాదాలు జరగకుండా ఉండే విధంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వెంటనే స్పందించిన అధికారులు కడిపికొండ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై గుంతలను పూడ్చివేసి మరమ్మత్తులు పూర్తి చేయించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి కాజీపేట ప్రజల పక్షాన ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శ

### - బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ పరామర్శ

**టేకుమట్ల, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం దుబ్యాల గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబెర్ సంగి రవి యొక్క తండ్రి సంగి రత్నం అనారోగ్య కారణంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ వారి యొక్క కుటుంబ సభ్యులను సంగి రవి ని పరమర్శించి ధైర్యం చెప్పి పూలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య ,బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ దూడపాక సుమన్ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ ,పార్టీ సీనియర్ నాయకులు మారేపెల్లి బిక్షపతి మండల్ ప్రెసిడెంట్ సంగి రవివర్మ ,ప్రశాంత్ ,శ్రీనాద్ ,కుటుంబ సభ్యులు మరియు విద్య వంతులు పాల్గొన్నారు.





## ఆనందగిరి సుందర ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో సంకష్టహర చతుర్దశి పూజలు

**గంగాధర, జనవరి 18 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ ఆనందగిరి సుందర శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి ఆలయంలో ప్రతీ మాసములో ఆనంద్ గిరి సుందర ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ ధర్మకర్తలు శ్రీరామ్ శ్వేత మధుకర్ మరియు మహాలక్ష్మి గార్ల చేత సంకష్టహర చతుర్దశి పూజలు నిర్వహించినారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదం తీసుకుని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పెండింగ్ జీతాలు ఇప్పించాలని వినతి...



**కరీంనగర్ టౌన్, జనవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పెండింగ్ జీతాలు ఇప్పించాలని కలెక్టరేట్ ముందు కార్మికులు శనివారం ధర్నా చేపట్టారు. అనంతరం సూపరింటెండెంట్ కు వినతిపత్రం అందించారు. ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బండారు శేఖర్ మాట్లాడుతూ.. కార్మికులకు రెండు నెలలుగా జీతాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కార్మికులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను చింపివేయడం పనికిమాలిన చర్య

- ఏదైనా ఉంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలి
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్



**చిట్యాల,జనవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని కైలాపూర్ గ్రామ శివారులో సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొందరు దుండగులు రాత్రి కావాలని చింపివేయడం జరింగింది. ఇలాంటి వెక్కిలి చేష్టలు చేసినవాడు ఎవడు అయిన సరే చిల్లర పనులు మానుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ అన్నారు. పది సంవ్సరాలపాటు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ రోజు కూడా ఇలాంటివి జరగలేదు ఇలాంటి పనులకు పాల్పడటం సిగ్గు చేటు ఏదైనా ఉంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలి కానీ ఇక నుండి ఇలాంటివి పునరావృత్తం కాకుండా చూడాలని కోరుతూ చిట్యాల పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శులు మడికొండ రవీందర్ రావు, ఎరుకొండ రాజేందర్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దామెర రాజు, చిలుముల రమణ చారి పాల్గొన్నారు.

## మేము సైతం ఫౌండేషన్ వారి వలస కూలీలకు చీరల పంపిణీ కార్యక్రమం...

**కరీంనగర్ జిల్లా, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటుక బట్టిలలో వలస కూలీలుగా పని చేసుకునే మహిళలకి దాత నీరజా యాదగిరి సహకారంతో చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ విష్ణు ప్రియ తదితరులు పాల్గొనడం జరిగింది.



## విద్యా విధానాలపై మండల విద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం...




**కరీంనగర్, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో విద్యా విదానంపై మండల విద్యా అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో మండల విద్యా అధికారి పాఠశాలల్లో ఏర్పాటు చేయబోయే ప్రణాళిక ను ఈ విధంగా తెలియచేసారు డాగ్ బైట్ ఓరియంటేషన్ , యాక్టింగ్ స్కిల్స్ మీద శిక్షణ, 25000 స్కూల్ పిల్లలకి షూస్ , స్నేహిత ద్వార గుడ్ టచ్ బాడ్ టచ్ మాడ్యూల్ ప్రకారం చెయ్యాలని బాడ్జెస్ ప్రతి స్కూల్ పిల్లందరికి ఇవ్వాలని, నెలకి ఒకసారి స్లిప్ టెస్టులు పెట్టాలని, స్వర మాధురి ద్వార బాల భవన్ పిల్లలకి ఆన్లైన్ ద్వారా శిక్షణ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఎన్నిక చేయబడిన 11స్కూల్స్ కి పిల్లలకు కంప్యూటర్ ట్రైనింగ్ ఇస్తున్నారని తెలియచేసారు. నెలకి ఒకసారి తెలుగు లేక ఇంగ్లీష్ సినిమా చూపించాలని సినిమా ద్వారా వాళ్ళ జీవితంలో ఉపయోగపడిందో పిల్లలు తెలియచేయాలని పలు రకాలైన సూచనలు కలెక్టర్ సూచించారు.

## రాజీవ్ స్వగృహలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

- అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో ఉన్న అంగారిక టౌన్షిప్ అభివృద్ధి పనులపై మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం ఆయన జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి టౌన్షిప్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.అంగారిక టౌన్షిప్లో 2 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు,రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం వంటి ప్రాథమిక మౌలిక వసతులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించి, తగు సూచనలు చేశారు. భగీరథ పైప్లైన్ రోడ్డు మధ్యలో విస్తరించినందున, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తక్షణమే చేపట్టాలని ఆయన ఆదేశించారు.సుందరీకరణపై ఎమ్మెల్యే దృష్టి అంగారిక టౌన్షిప్ను సుందరీకరించడంలో భాగంగా రోడ్ల మధ్య డివైడర్ల ఏర్పాటు చేసి, పూల మొక్కల నాటకం చేపట్టాలని సూచించారు. ప్రజల కోసం ఆకర్షణీహంగా తీర్చిదిద్దడమే కాకుండా శుభ్రమైన వాతావరణాన్ని కల్పించడానికి ఈ చర్యలు అత్యంత అవసరమని అధికారులకు గుర్తు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, “అంగారిక టౌన్షిప్ వాసుల సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేశామని, ప్రతి పనిని సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం మా బాధ్యత,” అని తెలిపారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం పాటించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ప్రజల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలుఅంగారిక టౌన్షిప్ అభివృద్ధికి సంబంధించిన అన్ని చర్యలను వేగంగా పూర్తి చేసి అంగారక వాసులకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఇవి స్థానికుల అభివృద్ధికి ఊతమిచ్చే చర్యలుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బుధారపు శ్రీనివాస్, మాచర్ల అంజయ్య, దావు సంపత్ రెడ్డి, పోలు రాము, మాచర్ల శ్రీనివాస్, సాధిక్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పండుగ పూట కూడా కాంట్రాక్టు కార్మికులకు పస్తులేనా???

- వేతనాల చెల్లింపు విషయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సింగరేణి యాజమాన్యం
- ప్రతి నెల 7వ తారీకు వేతనాలు ఇవ్వాలన్న డైరెక్టర్ సర్క్యులర్ కూడా అటక ఎక్కినట్లేనా????
- PSCWU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్
- కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు శనగల శ్రీనివాస్



**రామగుండం, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు అందక పండుగ పూట కూడా పస్తులు ఉండే పరిస్థితి నెలకొన్నది. జీడీకే 1,2,2A గనులపై స్వీపింగ్ పనులు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు రాకపోవడం మూలంగా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. వేతనాలు లేకపోవడంతో పండుగ కూడా తెలుసుకోలేని పరిస్థితి నెలకొన్నది. సింగరేణి యాజమాన్యం ప్రతినెల కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లింపు విషయంలో సరి అయిన చర్యలు తీసుకోకపోవడం మూలంగా ఇలాంటి పరిస్థితి నెలకొంటుంది. ప్రతినెల ఏడవ తారీఖు వేతనాలు ఇవ్వాలని సింగరేణి డైరెక్టర్ గారు ఇచ్చిన సర్కిలర్ కూడా అమలుకు నోచుకోవడం లేదు. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ప్రతినెల 7వ తారీకు వేతనాలు ఇవ్వని కాంట్రాక్టర్కు రోజుకు వెయ్యి చొప్పున జరిమానా విధించాలని ఆదేశాలున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం అమలు చేయడం లేదు. ఒక్క నెల వేతనం రాకుంటేనే ఇబ్బందులు పడే అధికారులు కాంట్రాక్టు కార్మికుల విషయంలో మాత్రం పట్టినట్టుగా అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ గనులపై సింగరేణి భూ నిర్వాసితులు పనిచేస్తున్నారు. తమ భూములను సింగరేణి యాజమాన్యానికి దారా దత్తం చేసి సింగరేణి యాజమాన్యం వద్దకు కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తే వారికి కనీసం సకాలంలో వేతనాలందే విధంగా చర్యలు తీసుకోవడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా వైఫల్యం చెందింది. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని తక్షణమే వేతనాలు చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాం ప్రతినెల వేతనాల స్లిప్పులు సిఎంపిఎఫ్ స్లిప్పులు అందే విధంగా ఎప్పటికప్పుడు సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో జూల సతీష్ శ్రీకాంత్ దాసరి శంకరమ్మ రాజేశ్వరి భాగ్య లక్ష్మి రేగటి శంకరమ్మ రాయమల్లు ఓదెలు మదనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల ద్వారా పథకాలకు తుది అర్హుల జాబితా ఎంపిక

- పాలకుర్తి మండలం జిడి నగర్లో పర్యటించిన జిల్లా కలెక్టర్



**పెద్దపెల్లి, పాలకుర్తి జనవరి -18 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామ సభల ఆమోదం తోనే ప్రభుత్వం చేపట్టబోయే 4 కార్యక్రమాలకు తుది అర్హుల జాబితాను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలం జీడి నగర్ గ్రామంలో జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక సర్వే త్వరగా పూర్తి చేసి గ్రామ సభలలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామసభల ఆమోదం తోనే తుది అర్హుల జాబితా రూపొందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. 2023-24 సంవత్సరంలో ఉపాధి హామీ కింద 20 రోజులు పని చేసి ఎటువంటి భూమి లేని రైతు కూలీల కుటుంబాలను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి దశలో అత్యంత పేదలకు అవకాశం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ప్రాంగణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...





**తిమ్మాపూర్, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా ప్రాంగణాన్ని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా ఆయన ప్రాంగణంలో ఉన్న వివిధ భవనాలను, కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు.అనంతరం ప్రాంగణ అభివృద్ధిపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాంగణ అభివృద్ధికి గతంలో చేపట్టిన పనుల ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే నూతనంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపైన కూడా ఆయన సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రాంగణంలో పిచ్చిమొక్కలు గుబురుగా పెరిగి ఉండటం గమనించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి జేసీబీ సహాయంతో పిచ్చిమొక్కలను తొలగించే చర్యలు వెంటనే చేపట్టారు.ప్రాంగణంలో అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రాంగణం మరింత అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. మహిళా ప్రాంగణాన్ని సక్రమంగా నిర్వహించడం ద్వారా మహిళల శిక్షణా కేంద్రాల అభివృద్ధితోపాటు వారి ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు తోడ్పడతామన్నారు. ఈ ప్రాంగణం ఒక నూతన ఆర్థిక అభివృద్ధి కేంద్రంగా అవతరించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల అభివృద్ధి, శిక్షణ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా అనేక చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి,పులి కృష్ణ, బుధారపు శ్రీనివాస్, పోలు రమేశ్, పోలు రాము, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండపల్లిలో వ్యక్తి ఆత్మహత్య

**వెల్గటూర్, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంకు చెందిన మానుపాటి రమేష్(38) అనే వ్యక్తి తన భార్య కాపురానికి రావడం లేదని గత కొంతకాలంగా తీవ్రమైన మానసిక వేదనకు గురై మనస్తాపంతో శనివారం చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడని వెల్గటూర్ రక్షకబటాధికారి ఉమాసాగర్ తెలిపారు. ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన మానుపాటి రమేష్ కు చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామానికి చెందిన పద్మతో 20 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. కొంతకాలం వీరి కాపురం సవ్యంగానే సాగింది. ఇద్దరు పిల్లలు పుట్టారు.కాల క్రమంలో భార్య భర్తల మధ్య మనస్పర్ధలు చెలరేగాయి .ఈ క్రమంలో 2017 సంవత్సరంలో పద్మ తన భర్త రమేష్ పై వరకట్నం కేసు పెట్టింది. ప్రస్తుతం ఆ కేసు నడుస్తుంది. ఈ నేపథ్యంలో రమేష్ కొన్నేళ్లుగా అత్తవారింటి దగ్గరే భార్యతో ఉంటున్నాడు. భార్య ను ఎండపల్లికి కాపురానికి రమ్మంటే రావటం లేదు. దీంతో భార్యతో గొడవపడి నాలుగు నెలల క్రితం స్వగ్రామమైన ఎండపల్లికి వచ్చి ఉంటున్నాడు. ఇటీవల ఇంటి పనులు చేసుకుంటుండగా కరెంటు షాక్ కు గురయ్యాడు. అప్పటి నుంచి మానసిక స్థితి సరిగా లేకుండా తిరుగుతున్నాడు. ఈ ఘటనకు ముందు రోజు సైతం తన ఇంటిలో ఆత్మహత్యకు యత్నించగా తల్లి గమనిం చటంతో ప్రమాదం తప్పింది. భార్య కాపురానికి రావటం లేదని తీవ్రమైన మానసిక వేదనకు లోనై జీవితం పట్ల విరక్తి చెంది మరుసటి దినం ఇంటి పరిసరాల్లో ఉన్న చెట్టుకు ఉరివేసుకుని రమేష్ ఆత్మ హత్యకు పాల్పడి మృతి చెందాడు. మృతుడి తల్లి మానుపాటి లచ్చవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# సమయపాలన పాటించని పిహెచ్‌సి సిబ్బంది

**● పేద ప్రజలకు అందని ద్రాక్షల వైద్యం**





**టేకుమట్ల, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** పేదలకు ఎల్లప్పుడూ సరైన వైద్యం అందించాలని ఆకాంక్షతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసింది అయితే కొంతమంది వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వలన పేదలకు ఆశించిన స్థాయిలో కూడా వైద్య సేవలు అందడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) లో డాక్టర్లు. స్టాఫ్ నర్స్. అటెండర్ ఉండాలి వీరు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సమయపాలన పాటించకుండా వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు ఉదయం విధులకు రాగానే హాజరు నమోదు చేసుకునే ప్రక్రియ ఉన్నా రిజిస్టర్ లో మాత్రం వచ్చాను అనే సంతకం పెట్టేసి తర్వాత వారికి నచ్చినటువంటి సమయానికి తిరిగి ఇంటికి వెళ్లి పోతున్నారు ఇలా వెళ్లడంపై దృష్టి పెట్టిన పీసీ డబ్ల్యూ న్యూస్ విలేఖరి శనివారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని విజిట్ చేయడం జరిగింది అనంతరం అక్కడ ఉన్న నర్సు నీ అడగగా మేడం గారు వెళ్ళిపోయారు అని చెప్పారు మీకేం మందులు కావాలి. ఏమేమి ఇవ్వాలి అని అడిగారు అలా అడగగానే సమయపాలన ఎందుకు పాటించడం లేదు అడగగా సమయపాలన పాటించని ఇలాంటి డాక్టర్లను సమయానికి సిబ్బంది లేకపోవడం పట్ల బీపీ షుగర్ ఉన్న పేషెంట్ల పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచించండి పై అధికారులు వీరిపై వెంటనే చర్య తీసుకోవాలని ప్రజలు చెబుతున్నారు.

# సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత



**జగిత్యాల, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల అర్బన్ మరియు రూరల్ మండలాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 18 లక్షల రూపాయల విలువగల చెక్కులను ,108 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా మంజూరైన 1 కోటి 81 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల పట్టణం లో పొన్నాల గార్డెన్స్ లో అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, ఎమ్మార్వోలు శ్రీనివాస్, రామ్మోహన్, మాజీ ఏఎంసీ చైర్మన్లు కొలుగురి దామోదర్ రావు,నక్కల రవీందర్ రెడ్డి,నాయకులు సురేందర్ రావు,బాల ముకుందం,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి:
# టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



**జగిత్యాల, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని చెప్పి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ను టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసి పెండింగ్ బిల్లులు మంజూరు లో తీవ్రమైన ఆలస్యం జరగడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే 2024 నుంచి రిటైర్ అయిన వారికి జీ.పి.ఎఫ్,గ్రాట్యుటీ,కమ్యూటేషన్,లీవ్ సాలరీ తదితర ప్రయోజనాల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శు క్రవారం హైదరాబాద్ లో ఆర్థిక శాఖ కార్యదర్శిని కలువగా స్పందిస్తూ దశలవారీగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నింటిని మంజూరు చేస్తామని ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలోనే బిల్లుల చెల్లింపు కొంత ఆలస్యం జరుగుతున్నప్పటికీ తప్పకుండా అంశాల వారీగా బిల్లులను చెల్లిస్తామని టీపెన్షనర్ల నాయకులకు ఆర్థిక శాఖ కార్యదర్శి హామీ ఇవ్వడం జరిగిందన్నారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే ధ్యేయంగా ముందడుగు:
# మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

**జగిత్యాల, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో 13,43,వ వార్డులలో 20 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఆయా వార్డులలో జగిత్యాల చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ భూమిపూజ చేశారు. పట్టణంలో యేండ్ల క్రితం వేసిన రహదారులన్ని గుంతలమయంగా మారాయని అభివృద్ధిలో భాగంగా ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే రహదారుల డ్రైనేజీ లు సిసి రోడ్లు పనులు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో ఒక్కో వార్డులో ఇప్ప టికే రూ.కోటికి పైగా నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రజలు ఇళ్ల నిర్మాణం చేపట్టే ముందు లే అవుట్ ప్రకారం చేయాలన్నారు. అమృత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ మంచినీరు అందజేయడం కోసం పనులు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ,కమిషనర్ చిరంజీవి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు ఆసియా సుల్తానా-కమల్, ఫిర్దూస్ బేగం-నదీమ్, ఏఈ శరన్,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,వార్డు నాయకులు కార్యకర్తలు, వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**● విలేకరుల సమావేశంలో బాధితులు**



**ఖమ్మం, జనవరి 18 (పిసి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** కొంతమంది వ్యక్తులు పథకం ప్రకారం తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసి మోసానికి పాల్పడ్డారని అటువంటి వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుమ్మలపల్లి ప్రవీణ్, మధ్యల నటరాజ్, కోనేరు ప్రసాద్, కొంకుల రాధాకృష్ణ మాట్లాడుతూ... గ్రీన్ ల్యాండ్ డెవలపర్స్ లో మొత్తం 12 మంది పార్ట్నర్స్ ఉండగా వీరిలో నలుగురు వ్యక్తులు పథకం ప్రకారం ఇద్దరు సాక్షుల సహకారంతో నాలుగు డూప్లెక్స్ విల్లా లను ఓపెన్ ప్లాట్లుగా చూపి రిజిస్ట్రేషన్ చేయించారాని, నివాసం ఉంటున్న విల్లాలను ఓపెన్ ప్లాట్లుగా చూపి రిజిస్ట్రేషన్లను వారికి అనుకూలమైన వారికి రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు. మోసం చేసిన వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని ,కష్టపడి సంపాదించిన సొమ్ముతో డూప్లెక్స్ విల్లాలు నిర్మించుకొని నివాసం ఉంటున్న ఇంటిని ఓపెన్ ప్లాట్లుగా చూపి తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్లు చేయించారని ఆరోపించారు. అటువంటి వ్యక్తులను గుర్తించి ఆయా రిజిస్ట్రేషన్ లను తక్షణమే రద్దుచేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# అడగగానే స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ చౌరస్తాలో గ్రామస్తులు చౌరస్తాలో చీకటిగా ఉందని ఎమ్మెల్యే సత్యం గారికి చెప్పగానే స్పందించి స్ట్రీట్ లైట్లు రిపేరు చేయించినందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు చెప్పినారు.

# తెలుగుదేశం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు




**ఖానాపూరం, జనవరి 18, (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. స్వీట్స్, పండ్లు పంపిణి చేసారు.కోదాటి దేవేందర్ రావు, వడ్లకొండ వెంకన్న,ఎల్లబోయిన సత్యనారాయణ వేంశెట్టి రత్నసా గర్, నూకల వెంకటేశ్వర్లు, నాయిని కుమార్, రాజు తదితరులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా భూమిని మాకు వదిలేయండి

**● స్మశాన వాటిక ప్రాంగణంలో ఆందోళనకు దిగిన మహిళ**

**● పోలీసుల సహాయంతో పరహరి గోడలు నిర్మిస్తున్న మున్సిపల్ అధికారులు**



**తొర్రూర్ ప్రతినిధి, జనవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరులోని హరిజన వీధి కాకతీయ కాలనీవెనుక ప్రాంతంల స్మశాన వాటిక ప్రాంగణానికి మున్సిపల్ అధికారులు పరహారి గోడలు నిర్మింప చేస్తున్నారు. ఈ ప్రభుత్వ భూమిలో గతంలో కొందరు హరిజనులకు పట్టా భూములు ఇచ్చారని ఆ కాలనీకి చెందిన పద్మ అనే మహిళ పరహారి గోడలు నిర్మించవద్దని ఆందోళనకు దిగారు. ఆ ప్రాంతానికి చేరుకున్న పోలీసులతో ఆమె పరహరి గోడ నిర్మాణాన్ని ఆపివేయాలని కోరగా ఆమెకు ఇచ్చిన ఐదు గుంటల భూమి ఎలాంటి పత్రాలు లేకపోవడం తో ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించుకోకుండా మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య ఆదేశాల మేరకే పరహరి గోడ నిర్మాణాన్ని చేపడుతున్నామని గుత్తేదారు పేర్కొన్నారు. ఆందోళన చేపట్టిన మహిళకు పోలీసులు ఆమెకు న్యాయం జరిగే విధంగా ఆర్డీవో దగ్గరికి వెళ్ళమని సలహా ఇచ్చారు.







# పిసిడబ్ల్యూ న్యూస్ నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

**గంగాధర, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా ఈరోజు కరీంనగర్ లో పి సి డబ్ల్యూ న్యూస్ క్యాలెండర్ సూడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూరు శాసనసభ్యులు, చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి ఎండి వెంకటాద్రి స్వామి, స్టాఫ్ రిపోర్టర్ ఎండి షఫీ,గంగాధర రిపోర్టర్ హరికిషన్ ,రామడుగు రిపోర్టర్ రజాక్, కరీంనగర్ రిపోర్టర్ ఎండి మోయిజ్ పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతం



**వెల్గటూర్, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి కి నవోదయ ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. 237 విద్యార్థులకు గాను 198 మంది హాజరు కాగా 39 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి బ్లాక్ లెవెల్ అబ్జర్వర్ బొనగిరి ప్రభాకర్ తెలిపారు. ఈ పరీక్షకు చీఫ్ సూపరింటెండెంట్ గా చిప్ప నందయ్య, సెంటర్ లెవెల్ అబ్జర్వర్ గా బొద్దుల రాజ్ కుమార్ వ్యవహరించారు. ఎస్.ఐ ఉమసాగర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలతో గంగాధరలో ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసిన విద్యుత్ అధికారులు



**గంగాధర, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** గంగాధర మండలకేంద్రంలోని 9వ వార్డ్ లో ట్రాన్స్ఫార్మర్ లోడ్ సరిపోక కరెంట్ సమస్య ఉందని అక్కడి ప్రజలు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారికి వినతిపత్రం ఇవ్వగా , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలమేరకు విద్యుత్ అధికారులు పరిశీలించి 25kv ఉన్న ట్రాన్స్ఫార్మర్ బదులు 63 kvట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసి శనివారం రోజున బిగించారు.విద్యుత్ సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే గారికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంత్రి లత మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఈ కాలేజీ బస్సులు మాకొద్దు లగేజీ తీసుకు వెళ్లే పాత బస్సులే కావాలి

**• ఒక్క రూపాయి పేరుతో కార్మికులకు వంద రూపాయల నష్టం చేస్తున్న బస్సుల యజమాని • ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కార్మికులు**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ బస్సులు మాకొద్దు లగేజీ బస్సులకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటున్న కార్మికులు.మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలో కార్మికులు మంచిర్యాల వెళ్లి వచ్చేందుకు గత కొన్ని సంవత్సరాలు గా నడుస్తున్న లగేజీ తీసుకువెళ్లే బస్సులను రద్దుచేసి కాలేజీ బస్సులను కొనుగోలు చేసిన బస్సుల యజమాని కార్మికులకు అనేక రకాలుగా నష్టాలు తీసుకువస్తున్నారని కార్మికులు మండిపడుతున్నారు. ప్రస్తుతం నడుస్తున్న యూనియన్ నాయకులను ఈ బస్సులు మాకొద్దు అని కార్మికులు వారి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పట్టించుకోలేదని ఇప్పటికైనా లగేజీ తీసుకొచ్చే బస్సులను మాత్రమే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.మంచిర్యాల జిల్లా కేంద్రం నుండి దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారానికి 35 కిలోమీటర్ల దూరం ఉండగా అటవీ ప్రాంతంలో కర్మాగారం ఏర్పాటు చేసినప్పుడు ఈ ప్రాంతంలో వ్యాపార సంస్థలు ఏమీ లేకపోవడంతో కార్మికుల కోరిక మేరకు పర్మినెంట్ కార్మికులకు కూరగాయలు, సరుకుల కొరకు ఒక బస్సును ఒక కార్మికునికి ఒక రూపాయి చొప్పున అడ్వాన్స్ బుకింగ్ చేసుకున్న వారికే ప్రాధాన్యత ఇస్తూ బస్సును ప్రారంభించారు. ప్రారంభ సమయంలో ఆంధ్ర బ్యాంకు నుండి బయలుదేరి మద్దిమాడకు రావడం తిరిగి అదే బస్సు దేవాపూర్ హనుమాన్ గుడి వరకు నాయక గూడెం,అచ్యుతరావు గూడెం కార్మికుల సౌకర్యార్థం వెళ్లి తిరిగి మంచిర్యాల వెళ్లే విధంగా ఏర్పాటు చేశారు ఆ రోజుల్లో. కార్యక్రమేన ఆర్టీసీ బస్సుల సంఖ్య పెరిగిపోవడంతో పర్మినెంట్ కార్మికుల కోసం నడిచే బస్‌ను గ్రామంలోకి వెళ్లకుండా రద్దు చేశారు. ప్రధానంగా ఈ బస్సును కార్మికుల సౌకర్యార్థం లగేజీ తెచ్చుకునే విధంగా ఓరియంట్ సిమెంట్ కర్మాగారం కాలనీలో ఉన్న వ్యాపారవేత్త ఓమ్ స్టోర్ యజమాని బస్సులను కొనుగోలు చేసి నడిపించారు.గతంలో ఉన్న కార్మిక యూనియన్ నాయకులు ఆ బస్సులకే ప్రాధాన్యత ఇస్తూ నడిపించారు.గతంలో నడిచిన ఓమ్ స్టోర్ బస్సులను దేవాపూర్ నుండి వెళ్లి మార్కెట్ ప్రాంతంలో గల మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన ఖాళీ స్థలాలలో బస్సులను నిలుపుకునేందుకు కొంచెం మొత్తంగా వారికి చెల్లించేవారని విశ్వసనీయసమాచారం.దీనితో కార్మికులు కొనుగోలు చేసిన సామాన్లు తిరిగి బస్సులో పెట్టుకొని బస్సు వెళ్లే సమయం వరకు అక్కడే కాలక్షేపం చేసేవారు. ప్రస్తుతంనడుస్తున్న బస్సులలో ఎలాంటి సౌకర్యాలు లేక అనేక అవస్థలు పడుతున్నామని కార్మికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్సులు ప్రారంభం సమయంలో పర్మినెంట్ కార్మికులకు మాత్రమే బస్సు ఉండేదని లోడింగ్ కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు మాజీ కార్మిక నాయకులు వారికి కూడా బస్సులను సమకూర్చటంతో ప్రస్తుతం మూడు బస్సులు నడుస్తున్నాయి. ఇప్పటి బస్సుల యజమాని తన స్వార్థాన్ని చూసుకొని కార్మికులకు మాత్రం ఒక రూపాయి చెప్పి వంద రూపాయలు ఖర్చు పెట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్మాగారం అధికారులు కూడా ఇదేమి పట్టించుకోకుండా బస్సులయజమానితో కుమ్మక్కై వారికే వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు వస్తున్నయి. ప్రస్తుతం నడుస్తున్న బస్సులలో ఎలాంటి లగేజీ తీసుకొచ్చేందుకు వీలు లేకుండా బస్సులు ఉన్నాయని వెంటనే వాటిని రద్దుచేసి లగేజీ బస్సులను ఏర్పాటు చేయాలని కార్మికులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం నడుస్తున్న బస్సులు మార్కెట్లోకి వెళ్లకుండా రహదారుల వింటే బస్సుల నుండి దింపేసి తిరిగి లక్ష్మీ టాకీస్ వద్ద బస్సులను నిలిపివేయడంతో ఆటోలకు 100 చెల్లించి బస్సుల వద్దకు రావాల్సి వస్తుందని ఓరియంట్ సిమెంట్ అధికారులు చొరవ తీసుకొని బస్సులను మార్కెట్ ప్రాంతంలో నిలిపే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఒక రూపాయి పేరుతో వంద రూపాయలు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అరకొర హామీలకు కొర్రీలు పెడుతూన్న కాంగ్రెస్ ప్రభుత్వం

**• హామీలను విస్మరిస్తుందని మండి పడ్డా మండల బిఆర్ఎస్ నాయకులు మహాలక్ష్మి వెంకట నర్సయ్య**



**ఖానాపూరం, జనవరి 18(పీసీ డబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ హామీలు అమలు చేయకపోవడంపై భారత రాష్ట్ర సమితి ఖానాపురం మండల పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, డిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు రామస్వామి నాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఉపాధి హామీ జాబు కార్డు కలిగిన ప్రతి నిరుపేదకు తమ వ్యక్తిగత ఖాతాల్లో రూ.12000 వేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి సంవత్సరం అవుతున్న ఇంతవరకు జాబు కార్డు కలిగిన నిరుపేదలకు ఒక్క రూపాయి వేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. కనీసం గ్రామాల్లో పని దినాలు కల్పించని దౌర్భాగ్య పరిస్థితుల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉపాధి హామీ కూలీలకు రూపాయలు 12,000 ఎగ్గొట్టిందని వీటిని జాబ్ కార్డు కలిగిన వారి ఖాతాలో వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఓట్లు ఉన్నప్పుడే. పథకాలు గుర్తొచ్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఖానాపురం మండలంలో ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన వారు ఎనిమిది వేల మంది ఉన్నట్లు వీరందరి ఖాతాల్లో రూ.12,000 చొప్పున జమ చేయాలని డిమాండ్ చేశారు. ఖానాపురం మండలంలో కనీసం 10% కూడ అమలు చేయకుండా చేతులెత్తే ప్రయత్నం చేస్తుందని వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వం అరకొరగా జాబ్ కార్డు కలిగిన వారి ఖాతాల్లో రూ.6000 వేస్తామని ప్రకటన చేయడం ఏంటో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ అర్హతల ప్రకారం జాబ్ కార్డు కలిగిన వారిని తీసివేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఖానాపురం మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారికే జాబు కార్డు కలిగి ఉన్నారని వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా పథకం అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.ప్రస్తుత సమాజంలో వ్యవసాయం చేసే ప్రతి రైతుకు ఎంతో కొంత భూమి ఉంటుందని, వారికే జాబ్ కార్డు కలిగి ఉందని . దాన్ని సాకుగా చూపుతూ.. పొలం లేని వారికే పథకం అమలు అంటూ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రభుత్వం కుట్ర చేస్తుందని గుర్తు చేశారు. జాబ్ కార్డు కలిగిన వారు సంవత్సరంలో కనీసం 20 పని దినాలు పనిచేయాలని నిబంధన పెట్టిందని, అసలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామాల్లో సగం మందికి కూడా పని కల్పించకుండా దాటవేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో చేసేది ఏం లేక జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఇతర వ్యవసాయ పనులకు వెళ్లారని ప్రస్తుతం వారికి ఇవ్వకుండా దాటించే చర్యలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలపై ప్రభుత్వాన్నీ గల్లా పట్టి ప్రజలు అడిగే రోజు దగ్గరలోనే ఉందని గుర్తు చేశారు. కౌలు రైతులకు ఎకరాకు రూపాయలు పన్నెండు వేలు ఇస్తామని గద్దెనెక్కి కౌలు రైతులకు తేడ్డ చూపిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు.కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు నాట్లు వేసేటప్పుడు రైతుబంధు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఓట్లు ఉన్నప్పుడు మాత్రమే రైతుబంధు వేస్తూ రైతులను హేళనగా చూస్తుందని అన్నారు. అభివృద్ధి, హామీలు మరిచి, సంక్షేమ పథకాలను ఎగ్గొట్టే ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారిందని ఎద్దేవా చేశారు.సన్న వడ్లకు బోనస్ పేరుతో బోగస్ మాటలు చెప్పిన ప్రభుత్వం కనీసం 10 శాతం కూడా రైతుల ఖాతాల్లో జమ చేయలేదని అన్నారు.నెల రోజులైనా బోనస్ డబ్బులు పడక. రైతుబంధు రాక రైతులు ఆందోళన చెందుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి కూలీలకు రూపాయలు 12,000 తమ ఖాతాల్లో వేయాలని, కౌలు రైతులకు ఎకరాకు 12000 జమ చేయాలని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎగ్గొట్టిన రైతు భరోసా తో సహా రూ. 17,500 రైతుల ఖాతాల్లో జమ చేయాలని, సన్న వడ్లకు బోనస్ వెంటనే విడుదల చేయాలని అన్నారు.లేనిపక్షంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు చేసి రైతుల పక్షాన ప్రజల పక్షాన నిలబడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ సొసైటీ డైరెక్టర్లు ఆబోతు అశోక్, భూష బోయిన రాజు మాజీ సర్పంచులు, భాషబోయిన ఐలయ్య పార్టీ నాయకులు షేక్ మౌలానా, గుగులోతు బాలు నాయక్, జాటోత్ బాలు నాయక్, మచ్చిక అశోక్ శివరాత్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పసునూరి మనోహర్





**హనుమకొండ, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట కడిపికొండ ఆర్ఓబి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై రోడ్డు గుంతల మయమైనాయని, ఇట్టి విషయం తెలుసుకుని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రెండు రోజుల క్రితం అధికారులతో కలిసి పర్యటించారు. అప్పుడే తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని గుంతలను పూడ్చివేసి ప్రజలకు, ప్రయాణికులకు సౌకర్యవంతంగా చేసి ప్రమాదాలు జరగకుండా ఉండే విధంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వెంటనే స్పందించిన అధికారులు కడిపికొండ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై గుంతలను పూడ్చివేసి మరమ్మత్తులు పూర్తి చేయించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి కాజీపేట ప్రజల పక్షాన ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తకొండ వీరభద్రస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వీరభద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఎమ్మెల్యే గారికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు వేద మంత్రోచరణలతో స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేరగాండ్ల పట్ల బ్యాంకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..

**• సిఐ రవికుమార్, ఎస్ఐ తిరుపతి**



**బయ్యారం,జనవరి18(పిసిడబ్ల్యూ న్యూస్):** నేరగాళ్లు బ్యాంకు లావా దేవీలను చోరీ చేసే ప్రమాదం ఉందని, వారిపట్ల బ్యాంకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సిఐ రవికుమార్, ఎస్సై తిరుపతి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో బ్యాంకు మేనేజర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ బ్యాంకు వినియోగదారుల ఖాతాలు సైబర్ నేరగాళ్ల చోరీ చేసే ప్రమాదం ఉందని, వినియోగదారుల వ్యక్తిగత అకౌంట్ల నెంబర్ లు ఇతరులకు వ్యక్తులకు చెప్పవద్దని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండే విధంగా బ్యాంకు సిబ్బంది వినియోగదారులకు అవగాహన సదస్సులు నిర్వహించి చైతన్యం తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బ్యాంకు మేనేజర్ లు ఉన్నారు.

# యాదగిరి పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** జఫర్ ఘడ్ మండలం తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన మాజీ మిలిటెంట్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు రడపాక యాదగిరి అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకొని, శనివారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి భౌతికకాయనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. చిరకాల మిత్రుడు యాదగిరిని కోల్పోవడం చాలా బాధాకరమని, ఆయన గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ నేత మంద శ్యామ్ జన్మదిన వేడుకలు





**హనుమకొండ, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గం అయినవోలు మండల కేంద్రంలో బిఆర్ఎస్ నియోజకవర్గం నాయకులైన మంద శ్యామ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అయినవోలు దేవాలయంలో మల్లన్న, అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఐనవోలు మండల కేంద్రంలో మంద శ్యామ్ పుట్టినరోజు వేడుకలు మండల బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పుట్టిన రోజు వేడుకల్లో ముఖ్య అతిథిగా వరంగల్ నల్గొండ ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి ఎలగందుల రాకేష్ రెడ్డి పాల్గొని కేక్ కట్టింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ సి ఎస్ మార్కెట్ వైస్ ఛైర్మెన్ చందర్ రావు, మల్లికార్జున దేవస్థానం మాజీ చైర్మన్ బుజ్జ గోపాల్ రావు, ఐనవోలు మండల మాజీ వైస్ ఎంపీపీ తంపుల మోహన్, ఐనవోలు మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుమార్, మండలం లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# క్షమించండి సార్..

**● సైఫ్ అలీఖాన్‌కు క్షమాపణలు చెప్పిన నటి ఊర్వశీ రౌతేలా**

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కి క్షమాపణలు తెలిపింది నటి ఊర్వశీ రౌతేలా. నేను మీ గురించి ఇలా మాట్లాడినందుకు సిగ్గుపడుతున్నాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. సైఫ్ అలీఖాన్ మీద దుండగులు దాడి జరిపిన విషయం తెలిసిందే. గత గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు సైఫ్. అయితే సైఫ్ ఘటనపై బాలీవుడ్ సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు స్పందిస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. అయితే ఈ విషయంపై నటి ఊర్వశీ రౌతేలా మీడియాతో స్పందిస్తూ.. సైఫ్‌పై దాడి దురదృష్టకరం. నేను ప్రస్తుతం డాకు మహారాజ్ సక్సెస్ మూడ్‌లో ఉన్నాను. ఇప్పటి వరకు రూ.105కోట్లు వసూళ్లు సాధించింది. ఈ సినిమా సక్సెస్ అయినందుకు మా అమ్మ నాకు డైమండ్ రింగ్ గిఫ్ట్‌గా ఇచ్చింది. మా నాన్న రోలెక్స్ వాచ్ గిఫ్ట్‌గా ఇచ్చాడు. అయితే వీటిని ధరించాలంటే ఎవరైన దాడి చేస్తారేమో అని ఇప్పుడు భయమేస్తుంది. అంటూ చెప్పుకొచ్చింది. అయితే రింగ్ ఇచ్చిందంటూ మీడియాకి చూపించడం.. అలాగే ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారి తీశాయి. సైఫ్ అలీఖాన్ చావు బతుకుల మధ్య ఉంటే నువ్వు ఏం మాట్లాడుతున్నావు అంటూ ఊర్వశీపై నెటిజన్లు దుమ్మెత్తిపోశారు. దీంతో తాజాగా ఈ విషయంపై ఊర్వశీ సైఫ్‌కు క్షమాపణలు తెలిపింది. సైఫ్ సర్ ఈ సందేశం మీకు అందుతుందని ఆశిస్తున్న. మీ గురించి మాట్లాడే క్రమంలో నేను ప్రవర్తించిన తీరుపై నాకు సిగ్గుగా ఉంది. ఈ విషయంలో మీకు క్షమాపణలు తెలుపుతున్నా. ఇంటర్వ్యూ ఇచ్చే టైంలో మీపై జరిగిన దాడి ఎంత సీరియస్ అనేది నాకు పూర్తిగా తెలియదు. నేను ఒక సినిమా సక్సెస్‌లో మూడ్‌లో ఉండి.. ఆ సినిమాకి వచ్చిన గిఫ్ట్‌ల గురించి మాట్లాడాను ఈ విషయంలో సిగ్గుపడుతున్నా అంటూ ఉర్వశీ రాసుకొచ్చింది.

# దళితుల అభ్యున్నతి కోసం పాటుపడండి..!

**● షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్**

**హనుమకొండ, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ దేశంలో దళితుల తో భోజనాలు చేయడం ఒక రాజకీయం అని, ఈ దేశంలో దళితులతో భోజనాలు చేయడం ముఖ్యం కాదని, దళితుల అభ్యున్నతి కోసం, సమానత్వం కోసం, వారి హక్కులు సాధన కోసం పార్టీలు కృషి చేసిన నాడే నిజమైన అభ్యున్నతి అవుతుందని షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దళితులకు అగ్రవర్ణాల పిల్లలను వివాహాలు చేయడము.., దళిత పిల్లలను అగ్రవర్ణాలు వివాహాలు చేసుకోవడం చేయండని, అప్పుడే అంబేద్కర్ ఆలోచన విధానం అమలు చేసిన వారవుతారన్నారు. కుల నిర్మూలనకు పాటుపడండి.. కులాంతర వివాహాలను ప్రోత్సహించండి.దళితులతో భోజనాలు ముఖ్యం కాదు..ఈరోజు దళితులతో భోజనాలు అంటే మీరు నిన్నటి వరకు దళిత వ్యతిరేకులు అన్నట్లుగానే అనిపిస్తుందని, ఇంతకాలం దళితులను దూరం పెట్టిన వారవుతున్నారు. మనవాదులుగా ముద్రపడ్డారు. భోజనాలు చేసినంత మాత్రాన అంబేద్కర్ వాదులు కారు.కుల నిర్మూలన చేయుటకు చట్టం చేయండి కులం దగ్గర భారతీయత అని పెట్టండని, మతం దగ్గర తన కోరుకున్న మతాన్ని ఏర్పాటు చేయండి అప్పుడే సమానత్వము ఏర్పడుతుందని మనోహర్ పేర్కొన్నారు.



# థమన్ వ్యాఖ్యలపై స్పందించిన చిరంజీవి



బాలకృష్ణ డాకు మహారాజ్ సక్సెస్ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు ఎస్ ఎస్ థమన్ తెలుగు సినిమా గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయ్యాడు. విజయం అనేది ఎంత డబ్బు పెట్టిన దొరకదు. అది వచ్చినప్పుడు ఇచ్చే ఎనర్జీ వేరు. మనం లైఫ్‌లో చాలా ముందుకు పోవడానికి సక్సెస్ చాలా ఉపయోగపడుతుంది. సక్సెస్ లేకపోతే నేను ఫిలిం నగర్‌కి కూడా వెళ్లేవాడిని కాదు. అయితే ఒక సక్సెస్ వచ్చిందని చెప్పడానికి కూడా ఇప్పుడు నిర్మాతలకు చెప్పుబుద్ధి కావడం లేదు. అలా చేబితే అతడిపై నెగిటివ్‌గా ట్రోల్ చేయడం.. నెగిటివ్‌గా ట్రెండ్ చేయడం జరుగుతుంది. మీరు చేసే నెగిటివ్ ట్రోల్స్ చేయడం వలన నిర్మాతల జీవితాలు ఎఫెక్ట్ పడుతున్నాయి. నేను ఎందుకు చెబుతున్నాను అంటే ఈరోజు ప్రపంచం మొత్తం తెలుగు సినిమాను చాలా గర్వంగా చూస్తుంది. తెలుగు సినిమా ఇప్పుడు ఒక వెలుగు వెలుగుతుంది. ఇప్పుడు ఏ సినిమా ఇండస్ట్రీకి వెళ్లిన తెలుగులో ఒక సినిమా చేయాలి అని అడుగుతున్నారు. మనమే మన సినిమాని చంపేసుకుంటుంటే ఏం బ్రతుకు బ్రతుకుతున్నాం అనేది అర్థం కావాట్లేదు. విపరీతమైన ట్రోల్స్ వలన బాధగా ఉంది. ఒక సక్సెస్‌ని నిజంగా చెప్పుకోలేకపోతున్నాం. ఇది ఎంత దురదృష్టకరం. మీరు పర్సనల్‌గా కొట్టుకొండి కానీ సినిమాను చంపేయకండి. నేను అదే వేడుకుంటున్నాను అంటూ థమన్ చెప్పుకోచ్చాడు. అయితే ఈ వ్యాఖ్యలపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. డియర్ థమన్ నిన్న నువ్వు మాట్లాడిన మాటలు హృదయాల్ని తాకేలా ఉన్నాయి. ఎప్పుడూ సరదాగా మాట్లాడుతూ వుండే నీలో ఇంత ఆవేదన వుండడం నాకు ఒకింత ఆశ్చర్యంగా కూడా అనిపించింది. కానీ మనసు ఎంత కలత చెందితే నువ్వింతగా స్పందించావో అని అనిపించింది. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామజిక సమస్య అయినా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం ఆ వ్యక్తుల మీద ఎలా వుంటుందని ఆలోచించాలి. మనం పాజిటివ్ గా వుంటే ఆ ఎనర్జీ మన జీవితాలని కూడా అంతే పాజిటివ్ గా ముందుకు నడిపిస్తుంది. గాడ్ బ్లెస్ యూ థమన్ అంటూ చిరు రాసుకోచ్చాడు.



# ఒంటరిగా వస్తా.. కలిసి మాట్లాడుకుందాం : మంచు మనోజ్

మంచు ఫ్యామిలీలో గత కొన్ని రోజులుగా ఆస్తుల విషయంలో గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. సంక్రాంతి సమయంలోనూ మరోసారి కుటుంబ వివాదాలు బయటపడ్డాయి. అయితే ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఇదిలావుంటే నిన్నటి నుంచి మంచు విష్ణు, మంచు మనోజ్‌లు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పరస్పర విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఇప్పటికే విష్ణు, మనోజ్‌లు సింహం, కుక్క రిఫరెన్స్‌లు వాడగా.. ఇవి ట్విట్టర్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. అయితే తాజాగా మంచు మనోజ్ పెట్టిన కూర్చొని మాట్లాడుకుందాం అనే పోస్ట్ ఒకటి ప్రస్తుతం వైరల్‌గా మారింది. నువ్వు చాలా క్యూట్. మనం కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నాన్న, ఇంట్లోని మహిళలు, ఉద్యోగులు మిగిలిన వాళ్లను పక్కనపెట్టి మనమే చర్చించుకుందాం. ఏం అంటావు.? ఈ మీటింగ్‌కి నేను ఒంటరిగానే వస్తాను అని మాటిస్తున్న. నీకు నచ్చిన వాళ్లను నువ్వు తీసుకురావచ్చు. లేదా మనం మంచి హెల్తీ డిబేట్ పెట్టుకుందాం. నీ కరెంట్‌తీగ అంటూ మనోజ్ రాసుకోచ్చాడు. అయితే ఈ పోస్ట్‌కి ఎవరిని ట్యాగ్ చేయలేదు మనోజ్. కానీ ఇది విష్ణుని ఉద్దేశించి మాత్రమే మనోజ్ పెట్టినట్లు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కాగా దీనిపై విష్ణు ఏం అంటాడో చూడాలి.

# సీనియర్ ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ నివాళులు అర్పించారు. శనివారం ఉదయం అన్న కల్యాణ్ రామ్‌తో కలిసి హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ ఘాట్‌కు చేరుకున్న ఎన్టీఆర్.. తాత సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు.పెద్ద సంఖ్యలో వారి అభిమానులు ఎన్టీఆర్ ఘాట్‌కు తరలివచ్చారు. కాగా, ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ పార్వతి కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఆయనకు నివాళులర్పించారు. ఇక, సీనియర్ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించానున్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు.



# నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ : బాలకృష్ణ



నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని సీనియర్ హీరో, హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. తెలుగునాట నందమూరి తారక రామారావు విప్లవాన్ని తీసుకొచ్చారని వెల్లడించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని చెప్పారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్‌లో సోదరుడు రామకృష్ణతో కలిసి బాలకృష్ణ నిరవాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ అని, జాతికి మార్గదర్శకమన్నారు. అలాంటి మహనీయులకు మరణం ఎప్పటికీ ఉండదని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని ఎన్టీఆర్ స్థాపించారని రామకృష్ణ చెప్పారు. తొమ్మిది నెలల్లోనే తెలుగు ప్రజలు ఆయనను ముఖ్యమంత్రిని చేశారని వెల్లడించారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని ఎన్టీఆర్ చారని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది.. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది.. స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త.. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో.. "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మాననీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని.. తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ.. ఆ యుగపురుషుని వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేత అంకుష్



**హనుమకొండ, జనవరి 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట కడిపికొండ ఆర్ఓబి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై రోడ్డు గుంతల మయమైనాయని, ఇట్టి విషయం తెలుసుకుని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రెండు రోజుల క్రితం అధికారులతో కలిసి పర్యటించారు. అప్పుడే తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని గుంతలను పూడ్చివేసి ప్రజలకు, ప్రయాణికులకు సౌకర్యవంతంగా చేసి ప్రమాదాలు జరగకుండా ఉండే విధంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వెంటనే స్పందించిన అధికారులు కడిపికొండ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై గుంతలను పూడ్చివేసి మరమ్మత్తులు పూర్తి చేయించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి కాజీపేట ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంకుష్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.